10వ రోజు

**మీరు విడిచిపెట్ట లేకపోతున్న ఒక్క విషయం**

**మార్కు 10:17-27**

**కంఠస్థ వాక్యం: మార్కు 10:21**

యేసు అతని చూచి అతని ప్రేమించి – నీకు ఒకటి కొదువగానున్నది; నీవు వెళ్లి నీకు కలిగినవన్నియు అమ్మి బీదలకిమ్ము, పరలోకమందు నీకు ధనము కలుగును; నీవు వచ్చి నన్ను వెంబడించుమని చెప్పెను.

**నేటి సత్యం:** మన హృదయంలో యేసుతో పోటీపడుతున్నది ఏదైనా ఉంటే, దాన్ని ప్రేమతో మనకు చూపించి, దానిని విడిచిపెట్టి, ఆయనను స్వేచ్ఛగా అనుసరించమని యేసు మనలను ఆహ్వానిస్తున్నారు.

1. **"అతడు యేసు దగ్గరకు పరిగెత్తుకుంటూ వచ్చాడు" – మార్కు 10:17**

⇒ ఆ వ్యక్తి యేసు దగ్గరకు పరిగెత్తుకుంటూ వచ్చి, ఆయన ముందు మోకాళ్ళూని, నిత్యజీవం గురించి అడిగాడు. ఆత్మీయ విషయాల పట్ల అతడు నిజంగా ఆసక్తి కలిగినవాడు.

⇒ నేను యేసు ప్రభువు దగ్గరకు వస్తున్నప్పుడు, ఆయన నుండి నిజంగా ఏమి కోరుకుంటున్నాను?

⇒ నేను యేసు ప్రభువు నుండి ఏదైనా పొందాలని మాత్రమే కోరుకుంటున్నానా? లేక యేసు ప్రభువునే అనుసరించడానికి సిద్ధంగా ఉన్నానా?

2. **"యేసు అతనిని చూసి ప్రేమించాడు – మార్కు 10:21**

⇒ ఆ వ్యక్తి జీవితంలోని కష్టమైన విషయాన్ని యేసు ఎత్తిచూపడానికి ముందే, ఆయన అతనిని చూసి ప్రేమించారు.

⇒ యేసు ప్రభువు కేవలము "ప్రేమతోనే" నన్ను సరిదిద్దుతారని ఆలోచించినప్పుడు ఎలాంటి స్పందన కలుగుతుంది?

**ఈ వాక్యాన్ని పూర్తి చేయండి:**

⇒ "యేసయ్యా, నీవు నన్ను ప్రేమిస్తున్నావని నాకు తెలుసు కాబట్టి, నేను విడిచిపెట్టాల్సిన ____________________ విషయం గురించి నీవు నాతో మాట్లాడేందుకు నేను సిద్ధంగా ఉన్నాను."

3. **"నీకు ఒకటి కొదువగా ఉంది" – మార్కు 10:21**

⇒ ఆ వ్యక్తిపై అధిక ప్రభావం చూపిన విషయాన్ని యేసు ప్రభువు నేరుగా ప్రస్తావించారు.

⇒ నా జీవితమును పరిపూర్ణముగా యేసు ప్రభువు చిత్తానికి సమర్పించడానికి నాకు అడ్డుగా ఉన్న అత్యంత కష్టంగా అనిపించే "ఆ ఒక్క విషయం" ఏమిటి?

⇒ అది నాకు దేవుని కంటే ముఖ్యమైనదా?

⇒ నేను దానిని పట్టుకుని ఉన్నానా? లేక అది నన్ను పట్టుకొని ఉందా? (నేను దానిని నియంత్రిస్తున్నానా? లేను దాని నియంత్రణలో నేను ఉన్నానా?)

**4. "రా, నన్ను అనుసరించు" – యేసు ప్రభువు నన్ను నిజంగా దేని కోసం ఆహ్వానిస్తున్నారు?**

⇒ మార్కు 10:21

⇒ నేను వదిలిపెట్టలేనిది దేవుని కన్నా గొప్పదా?

**5. "అతడు విచారముతో వెళ్లిపోయాడు..." – నేను ఎక్కడ అడ్డుపడుతున్నాను? – మార్కు 10:22**

⇒ ఆ వ్యక్తి యేసు ప్రభువు మాటలను స్పష్టంగా విన్నాడు, కానీ తాను పట్టుకుని ఉన్నదాన్ని వదిలిపెట్టలేక అక్కడి నుండి వెళ్లిపోయాడు.

⇒ నేనైతే ఏమి చేస్తాను?

**6. "ఇది మనుష్యులకు అసాధ్యమే గాని, దేవునికి అసాధ్యము కాదు; దేవునికి సమస్తమును సాధ్యమే" మార్కు 10:26-27**

⇒ శిష్యులు ఇలా అడిగారు: "అట్లయితే ఎవడు రక్షణపొందగలడు?

⇒ యేసు ఇలా సమాధానమిచ్చారు: "మనుష్యుల వల్ల ఇది అసాధ్యం, కానీ దేవునికి కాదు; దేవునికి సమస్తమూ సాధ్యమే."

⇒ సంపూర్ణంగా అప్పగించుకోవడం అనేది కేవలం మన సంకల్ప బలం ద్వారా సాధించే విషయం కాదు.

⇒ నన్ను నేను మార్చుకోలేను కాబట్టి, నాకు ఎక్కడ దేవుని సహాయం అవసరం?

**నా ప్రార్థన:**

ప్రభువా, నా సొంత బలంతో నేను దీన్ని చేయలేను. దయచేసి నాకు కృపను అనుగ్రహించి సహాయము చేయి.